క్లుప్తంగా

ఘనంగా గౌరీపరమేశ్వరుల నిలుపు మహోత్సవం

మునగపాక : మండల కేంద్రంలో బుధవారం రాత్రి గౌరీ పరమేశ్వరుల నిలుపు మహోత్సవం ఘనంగా జరిగింది. మెయిన్‌రోడ్డు నుంచి గ్రామంలోని అన్ని వీధుల గుండా గౌరీ పరమేశ్వరులను ఊరేగించారు. డప్పు వాయిద్యాలు, కోలాటం నడుమ నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. గౌరీ పరమేశ్వరుల ఆలయ కమిటీ చైర్మన్ పెంటకోట ఆదినారాయణ కొబ్బరికాయ కొట్టి ఊరేగింపు ప్రారంభించారు. సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, ఉత్సవ కమిటీ చైర్మన్ వేగి కృష్ణ, కమిటీ కార్యదర్శి ఆడారి అప్పలనాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజలను ఓటడిగే హక్కు వైఎస్సార్‌సీపీకే ఉంది...

నక్కపల్లి : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి సూచించిన విధంగా వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమం ప్రజల్లోకి తీసుకెళ్లి విజయవంతం చేసే బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందని మండలపార్టీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తి, పీఏసీఎస్ అధ్యక్షుడు అయినంపూడి రాజు అన్నారు. బుధవారం వేంపాడులో ఈ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు జగనన్న ఇచ్చిన హామీలు 99 శాతం నెరవేర్చారన్నారు. ప్రజల్లోకి వెళ్లి ధైర్యంగా ఓటు అడిగే హక్కు కల్పించారన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. జగన్ మళ్లీ సీఎం కాకపోతే ఎంత నష్టం కలుగుతుందో వివరించారు. చంద్రబాబు వస్తే ఈ పథకాలన్నీ రద్దు చేస్తామని ఇప్పటికే ప్రకటించారన్నారు. అనంతరం గ్రామంలో ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన పథకాల వివరాలు తెలిపే బోర్డు ఆవిష్కరించారు. తర్వాత పార్టీ జెండా ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ నానాజీ, సర్పంచ్ నూకరత్నం, ఎంపీటీసీ చంద్రరావు, పీఏసీఎస్ అధ్యక్షులు తాతబాబు సింహాచలం, దేవస్థానం సభ్యులు శేషారత్నం పాల్గొన్నారు.

జాతర సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు


కె.పాపినాయుడు, పట్టణ ఎస్‌ఐ

యలమంచిలి(అనకాపల్లి రూరల్): పట్టణంలో పంచరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 17న నాగులచవితి రోజున జరిగే భారీ జాతర సందర్భంగా కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు పట్టణ ఎస్‌ఐ కె. పాపినాయుడు బుధవారం రాత్రి చెప్పారు. జాతర సందర్భంగా వచ్చే జనసందోహాన్ని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్తగా పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. ప్రధాన రహదారి సహా పలు మార్గాల్లో ట్రాఫిక్ మళ్లించడానికి తీసుకుంటున్న చర్యలు ప్రజలంతా గమనించి తమకు సహకరించాలని కోరారు. అచ్యుతాపురం సెజ్‌లో పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులను తరలించే బీ,సీ షిఫ్టుల బస్సులతో పాటు అక్కడకు వెళ్లే వివిధ రకాల గూడ్సు వాహనాలను కూడా అనకాపల్లి, మునగపాక మీదుగా అచ్యుతాపురం చేరుకోవాలని సూచించారు. జాతరకు తరలి వచ్చే ప్రజలు తమ వాహనాలను పట్టణంలో నిర్దేశించిన పార్కింగ్ స్థలాల్లో మాత్రమే నిలిపి ఉంచాలన్నారు.

రక్తహీనతను నిర్మూలిద్దాం..

కోటవురట్ల : రక్తహీనతను నివారించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో కాశీవిశ్వనాథరావు కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బందితో బుధవారం సమావేశమయ్యారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రతి ఉపాధ్యాయుడు శ్రద్ధ వహించాలన్నారు. రక్తహీనతను అధిగమించేందుకు పౌష్టికాహారం తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు.

మడుతూరులో సంక్షేమ ప్రచారం


కరపత్రాలను అందజేస్తున్న నాయకులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం మండలంలోని మడుతూరులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల బోర్డుని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ మోటూరు సంజీవి, కో ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, మండల పార్టీ నాయకులు కోన బుజ్జి, దేశంశెట్టి శంకర్‌రావు, ఎంపీటీసీ జువ్వాలనాయుడు, మలప రెడ్డి శ్రీను, పారిపల్లి సత్యా రావు, వెంకటేష్, బలిరెడ్డి శ్రీను, విజయ్, పైడికొండ, దేవుడు, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏట కృష్ణ పాల్గొన్నారు.

శరవేగంగా ప్రభుత్వ భవనాల నిర్మాణాలు

- పనులు పూర్తయిన 3 ఆర్బీకేలు, పురుషోత్తపురం సచివాలయ భవనాలు
- నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం


నేడు ప్రారంభించనున్న పులపర్తి రైతు భరోసా కేంద్రం


రూ.40 లక్షలతో నిర్మించిన పురుషోత్తపురం గ్రామ సచివాలయం

యలమంచిలి(అనకాపల్లి రూరల్): సీఎం వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆలోచనతో రూపుదిద్దుకున్న గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వ సేవలన్నీ ఊరిలోనే అందుతున్నాయి.

సీఎంగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందిచ్చిన హామీ మేరకు పల్లె ముంగిటకే పాలన, ప్రభుత్వ సేవలు తెచ్చి గ్రామ స్వరాజ్యం స్థాపించారు. ఇతర రాష్ట్రాలు సైతం ఔరా అనేలా గ్రామాల్లో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. గ్రామ సచివాలయాల ద్వారా దాదాపు 550 కుపైగా సేవలు గ్రామస్థాయిలోనే అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జనన ధృవీకరణపత్రంతో పాటు స్థలాల రిజిస్ట్రేషన్ వంటి సేవలు సైతం గ్రామస్థాయిలోనే అందుబాటులోకి తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుంది.

రూ.2.67 కోట్లతో భవనాలు

యలమంచిలి మండలంలో(పట్టణం కాకుండా) రూ.2.67 కోట్లతో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. వీటిలో రైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఉన్నాయి. మండలంలో 10 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. వీటిలో పోతురెడ్డిపాలెం, పులపర్తి, కష్టాపురం ఆర్బీకే భవనాలకు ఒక్కోదానికి రూ.23.94 లక్షల చొప్పున రూ.71.82 లక్షలతో నిర్మాణ పనులు పూర్తయ్యాయి. రూ.40 లక్షలతో పురుషోత్తపురం గ్రామ సచివాలయ భవనం కూడా పూర్తయింది. ఈ భవనాలను గురువారం నాడు యలమంచిలి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) ప్రారంభించనున్నారు. మిగిలిన భవనాల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ఏడాది చివరి నాటికి మరికొన్ని భవనాల నిర్మాణం పూర్తవుతుందని మండల ఇంజినీరింగ్ అధికారి సోమశేఖర్ తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి గ్రామంలో ప్రజలకు ఉపయోగపడేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య భవనాల నిర్మాణం చేపడుతూ ఉండడంతో గ్రామీణ ప్రజానీకం హర్షం వ్యక్తం చేస్తోంది.

నియోజకవర్గంలో 85 శాతం భవనాలు పూర్తి



నియోజకవర్గంలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల నిర్మాణం 90 శాతం పూర్తయింది. భవనాల నిర్మాణంలో జిల్లాలో యలమంచిలి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంది. రైతుభరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగం. సచివాలయ, వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శం. యలమంచిలి మండలంలో పూర్తయిన మూడు ఆర్బీకేలతో పాటు పురుషోత్తపురం గ్రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.మిగిలిన భవనాల నిర్మాణ పనులను కూడా ప్రత్యేక దృష్టి సారించి పనులను వేగవంతం చేయిస్తా.

– యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు),ఎమ్మెల్యే యలమంచిలి

మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించండి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి
- గాంధీనగరంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం


సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి

యలమంచిలి : ప్రజలకు మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో గాంధీనగర్ సచివాలయం పరిధిలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డులు ఆవిష్కరించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వెల్లువలా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటింటికీ చేరవేస్తున్నారని, గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోని ఆరోగ్య రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మారుమూల ప్రాంతాలకు ఆరోగ్య సేవలు విస్తరించారని తెలిపారు. అర్బన్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి పట్టణాల్లో ప్రజలకు అందుబాటులో వైద్య సేవలందిస్తున్నారని అన్నారు. యలమంచిలి పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. జగనన్న కాలనీలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, రైతు భరోసా, విద్యాదీవెన, జగనన్న గోరుముద్ద, మహిళలకు స్వయం సహాయక రుణాలు ఇచ్చి ఆర్థికంగా ముందుకు సాగేలా చేశారని తెలిపారు. రాష్ట్రంలో మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు,అర్రెపు గుప్తా, పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు యర్రయ్యదొర, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి జోరుగా...

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతోందని ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు. సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన దగ్గర నుంచి ప్రతి క్షణం పేదల కోసం సంక్షేమ పథకాలు పెడుతూనే ఉన్నారని తెలిపారు. పోతిరెడ్డిపాలెం గ్రామంలో ఆయన వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి బుధవారం ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందించి వారికి చేకూరిన లబ్ధిని గురించి వివరించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగనన్నకే పట్టం కట్టాలని కోరారు. అనంతరం గ్రామంలో అభివృద్ధి పథకాల డిస్‌ప్లే బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కొల్లి త్రినాథ్, మండల నాయకులు సేనాపతి రాము,ఇతర గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

మరింత సంక్షేమం కోసం జగనన్నకే పట్టం కట్టాలి


సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

ఎస్.రాయవరం: రాష్ట్రంలో అన్ని వర్గాల వారికి సంక్షేమం మరింతగా అందాలంటే రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని పాయకరావుట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. పెదగుమ్ములూరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే... అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలో కన్వీనర్ వెలగా శ్రీను చింతలపూడి మణిరాజులతో పార్టీ జెండావిష్కరణ చేయించారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల వివరాలతో ముద్రించిన ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ కోన లోవలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు సీతారామరాజు, ఎస్.రాయవరం పీఏసీఎస్ చైర్‌పర్సన్ అల్లాడ నాగరాజు, సర్పంచ్‌లు మైలపల్లి శ్రీనివాసరావు, ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఈవోపీఆర్డీ సత్యనారాయణ పాల్గొన్నారు.

రాజుపేటలో నేడు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం

మునగపాక: మండలంలోని రాజుపేటలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో ఎం.మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు సంక్షేమ ఫ్లెక్సీ ఆవిష్కరణతో పాటు ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు.

సంక్షేమ సారథికి అండగా ఉందాం

వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్


వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసాద్

మునగపాక : జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి రాష్ట్రానికి సీఎం కావడం ద్వారా మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ పేర్కొన్నారు. నాలుగున్నరేళ్ల కాలంలో జరిగిన మేలును గుర్తించి మరోసారి జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన మండలంలోని వెంకటాపురంలో బుక్‌లెట్‌లు అందజేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వానికి, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను గమనించి వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి అవకాశం కల్పించాలన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలంతా అండగా నిలవాలన్నారు. సర్పంచ్ సుందరపు తాతాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, ఎంపీటీసీ మద్దాల వీరునాయుడు, ఉప సర్పంచ్ సాయివజ్రం, సచివాలయాల మండల కన్వీనర్ గణేష్ పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమం


పాటిపల్లిలో సంక్షేమ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న అచ్చియ్యనాయుడు తదితరులు

మునగపాక: ఎన్నికల హామీలన్నీ అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు కోరారు. పాటిపల్లి సచివాలయంలో బుధవారం మధ్యాహ్నం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన లబ్ధికి సంబంధించిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. పార్టీ జెండాను శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాలన్నారు. సర్పంచ్ ఆడారి కృష్ణవేణి త్రిమూర్తులు, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ గణేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెల్లయ్యనాయుడు పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం


సంక్షేమ ఫ్లెక్సీని ప్రారంభించిన చిక్కాల రామారావు

పాయకరావుపేట : రాష్ట్రంలో మహిళల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెడుతున్నారని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్, పార్టీ మండల అధ్యక్షుడు చిక్కాల రామారావు అన్నారు. శ్రీరాంపురం గ్రామంలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే...కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అభివృద్ధి, సంక్షేమం వివరాలతో ఏర్పా టు చేసిన ఫ్లెక్సీని ప్రారంభించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటిలోను రూ.లక్ష నుంచి 5 లక్షల వరకు ప్రజలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఎన్నికల్లో హామీలుగా ఇచ్చి ఇంత వరకు 99 శాతం పథకాలు అమలుపర్చిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. అందుకోసమే మనందరం మరలా జగనన్నకే పట్టం కట్టాలన్నారు. జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ చోడిపల్లి శ్రీను, పార్టీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శి వై.అన్నవరం, మండల బిసి సెల్, ఏస్సీ సెల్ , యువజన అధ్యక్షులు లోవకుమార్, బోడపాటి గోవిందు, చిరంజీవిరెడ్డి, సర్పంచ్‌లు కోడ కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎంపీటీసీలు నరేష్, యాగదాసు శ్రీదేవి శేఖర్, టి.అవతారంరాజు పాల్గొన్నారు.

ఉపాధి హామీ గ్రామసభ

మునగపాక : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మూలపేట సర్పంచ్ గంగప్పలనాయుడు కోరారు. మూలపేటలో బుధవారం ఉపాధిహామీ పథకం గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధికి అవసరమయ్యే పనులకు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు


క్విజ్ పోటీలను ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు

పాయకరావుపేట : విద్యార్థులంతా అందరూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ వైస్ చైర్మన్ గూటూరు శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలో గల శాఖా గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు క్విజ్ పోటీలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సత్తిబాబు, గ్రంథాలయాధికారి లక్ష్మణరావు, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు రత్నం, వెంకటేశ్వరరావు, సీతారామయ్య పాల్గొన్నారు.

మునగపాక : విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని గణపర్తి హైస్కూల్ హెచ్‌ఎం జయలక్ష్మి అన్నారు. గణపర్తి శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారి అప్పలనరసమ్మ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల చిత్రలేఖనం

కోటవురట్ల : స్థానిక శాఖా గ్రంథాలయంలో నీకు నచ్చిన చిత్రం.. అనే అంశంపై విద్యార్థులకు చిత్రలేఖనం పోటీ నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా చిత్రాలు గీసి తమ ప్రతిభను చాటారు. గ్రంథాలయాధికారి అప్పలనాయుడు, ఉపాధ్యాయుడు డేవిడ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన


బోదిగల్లం పాఠశాలలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన

నక్కపల్లి : గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని బుధవారం పెదబోదిగల్లం ఉన్నత పాఠశాల, చినదొడ్డిగల్లు శాఖాగ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శనలు నిర్వహించారు. బోదిగల్లం పాఠశాలలో 2050 పుస్తకాలను ప్రదర్శనగా ఉంచారు.

రాంబిల్లి: దిమిలి శాఖా గ్రంథాలయంలో బుధవారం పుస్తక ప్రదర్శన, క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయంలో పుస్తకాలను లైబ్రేరియన్ ఎస్. శకుంతల ప్రదర్శించారు. విద్యార్థులకు పుస్తక పఠనంతో చేకూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.

యలమంచిలి : గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు అని పౌర సేవా సంఘం అధ్యక్షుడు పుల్లా వెంకట్రావు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం యలమంచిలి శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులకు గ్రంథాలయాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులతో కలసి అవగాహన ర్యాలీ నిర్వహించారు.

సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలన

- అందుబాటులో 12 శాఖల సిబ్బంది
- ఎమ్మెల్యే బాబూరావు


వేంపాడులో సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

నక్కపల్లి : ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతోనే జగనన్న ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. వేంపాడులో బుధవారం ఆయన సచివాలయం, ఆర్‌బీకే కేంద్రాలను ప్రారంభించారు. సచివాలయంలో 12 ప్రభుత్వశాఖల సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. కుల, ఆదా య, నివాస, జనన, మరణ ధ్రువపత్రాలు, పట్టాదారు పాసుపుస్తకాలు వన్‌బిలు, పింఛన్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు సచివాలయం ద్వారానే సమర్పించుకునే వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందన్నారు. త్వరలోనే భూముల క్రయవిక్రయాలు, వివాహ రిజిస్ట్రేషన్లు, మార్ట్‌గేజ్ తదితర సేవలన్నీ సచివాలయంలో అందుబాటులోకి తీసుకువస్తున్నారన్నారు. ఆర్‌బీకేలు రైతులకు పూర్తి స్థాయిలో ఉపయోగపడుతున్నాయన్నారు. ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు మణిరాజు, పాపారావు, వైస్ ఎంపీపీలు నానాజీ, ఈశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహమూర్తి, సర్పంచ్ నూకరత్నం, ఎంపీటీసీలు లొడగల చంద్రరావు మధు, తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీవో శ్రీనివాసరావు, వ్యవసాయాధికారి ఉమాప్రసాద్ పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకోవడానికే పల్లెనిద్ర


కైలాసపట్నంలో పల్లె నిద్ర చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు, మాజీ ఎమ్మెల్సీ డీవీఎస్ఎన్ రాజు

కోటవురట్ల : స్థానిక సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర చేపడుతున్నామని ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కైలాసపట్నంలో బుధవారం రాత్రి మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే బాబూరావు గ్రామంలో పర్యటించి కుల పెద్దలతో సమావేశమై ప్రధాన సమస్యలు తెలుసుకున్నారు. సీఎం జగన్ పాలన ఎలా ఉంది. ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ సచివాలయంలో పల్లె నిద్ర చేశారు. ఆయనతో పాటు మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణ రాజు, పార్టీ నాయకులు నిద్ర చేశారు.

చంద్రబాబును నమ్మొద్దు

- పథకాలు కొనసాగేందుకు మళ్లీ జగనన్నే రావాలి
- ఎమ్మెల్యే రమణమూర్తిరాజు


పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

రాంబిల్లి : ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత జననేత జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. రాజుకోడూరులో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్, పల్లెకు పోదాం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జనరంజక సంక్షేమ, అభివృద్ధి పాలన సాగిస్తున్న జగనన్నకు అండగా నిలిచి మరోసారి సీఎం అయ్యేందుకు ఆశీర్వదించాలని కోరారు. చంద్రబాబు మోసపూరిత హామీలు గుప్పించి అమలు చేయరని అటువంటి వ్యక్తిని నమ్మవద్దని హితవు పలికారు. చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన రుణమాఫీ హామీని అమలు చేయలేదన్నారు. కానీ తమ పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ఆదర్శంగా నిలిచారన్నారు. మా ప్రభుత్వంలో మేలు జరిగిందని భావిస్తేనే తమకు ఓటు వేయాలని కోరారు. అనంతరం రాజుకోడూరు సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్, ఎంపీపీ జి. శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైస్ ఎంపీపీ కె.నర్సింగరావు, సచివాలయ కన్వీనర్ కె. రామకృష్ణ, ఎంపీడీవో కె.కొండలరావు, తహసీల్దార్ పి. భాగ్యవతి, సర్పంచ్‌లు ముత్తా శంకర్రావు, పైల సత్తిబాబు పాల్గొన్నారు.

బస్సు యాత్రను విజయవంతం చేయండి

యలమంచిలి నియోజకవర్గంలో చేపట్టే సామాజిక బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రమణ మూర్తిరాజు(కన్నబాబు) కోరారు. రాంబిల్లిలో బుధవారం ఆయన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. సామాజిక బస్సు యాత్రలో భాగంగా ఈ నెల 20 అచ్యుతాపురంలో నిర్వహించే బహిరంగ సభకు వేలాది మంది తరలిరానున్నారని, రాంబిల్లి మండలం నుంచి కూడా భారీగా జనం తరలి రావాలన్నారు. అనంతరం ఆయన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత


బాధితురాలికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

మునగపాక : ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) కోరారు. మూలపేటకు చెందిన మొల్లేటి లక్ష్మీబాయి కొంతకాలంగా మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఇటీవల చికిత్స చేయించుకుంది. ఆమెకు ఆరోగ్యశ్రీ వర్తించకపోవడంతో ఎమ్మెల్యే రమణమూర్తిరాజు దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు. ఇందుకు స్పందించిన ఆయన సీఎం రిలీఫ్ ఫండ్ విడుదలకు చర్యలు తీసుకున్నారు. బుధవారం బాధిత మహిళకు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొడ్డేడ చెల్లయ్యనాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డేడ లిల్లి, కనిశెట్టి ఉమ, వలంటీర్ శరగడం వరలక్ష్మి పాల్గొన్నారు.

అచ్యుతాపురం(అనకాపల్లి): ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు.అచ్యుతాపురం మండలంలోని నునపర్తికి చెందిన రెడ్డి అప్పలనాయుడుకి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.60 వేల చెక్కుని ఎమ్మెల్యే చేతుల మీదుగా బుధవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్డి నరసింగరావు, యాక అప్పలరాజు,యాక రాజు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తేడాలుంటే సరి చేయండి


మాట్లాడుతున్న ఎంపీడీవో మన్మథరావు

మునగపాక : బీఎల్‌వోలు ఓటరు జాబితాలపై దృష్టి సారించాలని ఎంపీడీవో ఎం.మన్మథరావు కోరారు. మండల పరిషత్ హాలులో బుధవారం బీఎల్‌వోలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితాల్లో తేడాలుంటే వాటిని సవరించాలన్నారు.

అలాగే ప్రతి బీఎల్‌వో బాధ్యతగా పనిచేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిస్థితులను అధ్యయనం చేసుకొని ఓటింగ్‌కు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారిపై దృష్టి సారించాలన్నారు. తహసీల్దార్ వినయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు బీఎల్‌వోలు పాల్గొన్నారు.